# ఒకనికొకడు లోబడియుండడం

# (5:21)

గతంలో "బైబిలు వ్యాఖ్యాన శాస్త్రం" అనే ఒక కోర్సును నేను ఉపదేశించాను. బైబిలు ఏమి చెప్తుతుంది, దాని భావమేమి, అది వారికి ఎలాగు వర్తిస్తుంది అనేది విద్యార్థులకు ఉపదేశించేదే ఆ కోర్సు. బైబిల్లో కొన్ని సంగతులు గ్రహించడానికి కష్టపడ నక్కరలేదు. ఉదాహరణకు, "దొంగిలవద్దు" అనే ఆజ్ఞ తేటగా ఉంది. దాని అర్థమేమో గ్రహించడానికి బైబిలు వ్యాఖ్యాన శాస్త్రపు కోర్సు అవసరముండదు.

దైనిక జీవితంలో మనమందరం వ్యాఖ్యానాన్ని అభ్యాసం చేస్తాం. దానిలో కొంత సామాన్యమైనది. నిలుపుమనే గుర్తుకు వ్యాఖ్యానం అవసరముండదు. ఆ గుర్తు యొక్క అర్థమేమో మనకు వెంటనే తెలుస్తుంది. ఇతర పరిస్థితులు ఎక్కువ ప్రయాసను ఆకర్షిస్తాయి. అణు సంబంధమైన భౌతిక శాస్త్రాన్ని చదివి గ్రహించడానికి ప్రయాస కావాలి.

మనం యిక్కడ ఒక వచనాన్ని గూర్చి ఆలోచించుదాం, 5:21. ఇది గ్రహించడానికి కష్టమయ్యింది కాదు. దాని సవాలు గ్రహించడానికి కాదు. కాని ఆ ఉపదేశాన్ని జీవించడానికే.

"ఆత్మపూర్ణులైయుండుడి" అనే పౌలు యొక్క హెచ్చరిక సందర్భంలో ఈ వచనం కన్పిస్తుంది. పౌలు 5:18లో యిలా అన్నాడు: "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే **ఆత్మ** పూర్ణులైయుండుడి" ఆత్మతో నింపబడిన జీవితాన్ని జీవించడంలోని కొన్ని ఫలితాలను పౌలు వర్ణించాడు.

మొదటిది, ఆత్మ సంబంధమైన మార్గాల్లో ఒకరితోనొకరు మాట్లాడుకొనునట్లు ఆత్మతో నింపబడిన జీవితం సహవాసానికి నడిపిస్తుంది. మనం పాడునప్పుడు, "ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు" ఉంటాం (5:19ఎ). రెండవ ఫలితం, మన హృదయాలలో "ప్రభువును గూర్చి గానము చేయుచు" ఉంటాం. మూడవది, అన్ని విషయములలో దేవునికి కృతజ్ఞత కలిగియుంటాం (5:20), నాల్గవ ఫలితము 21వ వచనంలో కన్పిస్తుంది. అది ఆగిపోయే గుర్తువంటిది; దాన్ని అర్థం చేసికొనడానికి ఎక్కువ ప్రయాస అక్కరలేదు. "క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి" అనే నాల్గు తేటైన మాటలు దానికి ఉన్నాయి.

## సరళమైన ఆజ్ఞ

ఇతరుల నిమిత్తము మన సొంత వాంఛలను వదలుకొనునట్లు ఆత్మతో నింపబడి

ఉండడం నడిపిస్తుందని పౌలు అంటాడు. “లోబడియుండుడి”[1] అనే ఆదిలో (మిలిటరి) సైనిక పదంనుండి తర్జుమా చేయబడింది. ఆత్మతో నింపబడిన క్రైస్తవులు “ఒకరి క్రింద ఒకరు లెక్కించుకుంటారు.” తమ సొంత యిష్టం నెరవేర్చుకోవాలనే దాని విషయం ప్రశ్నగా వారు చేయరు.

దీని అర్థమేమో మనకందరికి తెలుసు. మనం ఎదుర్కొనే మహా గొప్ప సవాలులలో దీన్ని ఆచరణలో పెట్టడం ఒకటైయుంది. ఎందుకంటె మన హక్కులకొరకు పట్టుపట్టే భావాలతో మన మనస్సులు కొట్టబడుతున్న లోకంలో మనం జీవిస్తున్నాం. ఇతరులు వాటిని పొందక ముందు మనకు చేతనైన దానిని తీసికోవాలని మనం చెప్పబడ్డాం.

నేను పెంపకపు వాతావరణంలో ఎదుగలేదు, ఒకవేళ నీవు దానిలో ఎదిగి యుండవచ్చు. నీకు కోడి పిల్లలుంటే, కోళ్ల ఫారంలో పొడిచే అలవాటు కన్పిస్తుంది. పెద్ద కోడి ఫలితాలకు జడియకుండ దేనినైనా పొడుస్తుంది. భయంకరమైన ఫలితాలను ఎదురు చూడకుండ చిన్న పిల్ల దేనిని పొడవలేదు. ముక్కుతో పొడిచే క్రమంలో పెద్దదాని నుండి చిన్నదానివరకు ఏదో ఒకవిధంగా క్రమంగా నిలిచియుంటాయి. గింజలు నేలమీద పడి ఉంటే, రెండు కోళ్ల మధ్య ఎక్కువగా పొడవగలిగింది సొమ్ము చేసికొంటుంది. మరొకటి ఆ ధాన్యాన్ని తిన ప్రయత్నించితే యుద్ధం ఆరంభమౌతుంది. యుద్ధం ముగియగానే, గెలిచింది పొడిచే క్రమంలో తన స్థానాన్ని కాపాడుకుంటుంది లేదా పైకి పెదుగుతుంది.

కోళ్ల పెంపకంలో ఏమి జరుగుతుందో, దైనిక జీవితంలో నరుల మధ్య అదే జరుగుతుంది. ప్రపంచ విజేతలైన డాలస్ కౌ బాయిస్ కాలి బంతి జట్టు క్రొత్త ప్రధాన కోచ్‌ని పెట్టుకున్నప్పుడు నాకు జ్ఞాపకముంది. ఒక ట్రెయినింగ్ క్యాంపులో సహాయ-కోచ్చిలుగా ఉన్నవారిలో ఎవడు ముఖ్యమైన కోచ్ అయ్యుండాలో అనేదానికి బహు తంటాలుపడ్డారు. పని చేసే స్థలాల్లో కూడా దాదాపుగా అలాగే జరుగుతూ ఉంటుంది. పాఠశాలలో సహితం అది కన్పిస్తుంది – మనుష్యులు తన సొంత ఆలోచనలను అధికంగా నెరవేర్చుకో గలగడానికి, ప్రజలు తరచుగా అంతస్థులకు పలుకుబడులకు ప్రాకులాడుతూ ఉంటారు.

అలా కోరుకోకుండ జీవించాలనే గ్రహింపు క్రైస్తవులకు రావాలని పౌలు కోరుకుంటాడు. సంకల్పం వేసికొని మన యిష్టప్రకారం సంగతులు జరగాలని మనం వాటిని త్రిప్పకూడదు. ఆలాటి ఆట ఆడడం క్రైస్తవులకు తగదు. ఒకప్పుడు యేసు శిష్యులలో యిద్దరు యిలా ప్రయత్నించారు:

> జెబెదయి కుమారులైన యాకోబును యోహానును ఆయనయొద్దకు వచ్చి – బోధకుడా, మేము అడుగునదెల్ల నీవు మాకు చేయ గోరుచున్నామని చెప్పగా ఆయన – నేను మీకేమి చేయ గోరుచున్నారని వారి నడిగెను. వారు–నీ మహిమయందు నీ కుడివైపున ఒకడును నీ యెడమవైపున ఒకడును కూర్చుందునట్లు మాకు దయచేయుమని చెప్పిరి (మార్కు 10:35-37).

ఇతరుల కంటె మిన్నగా ఉండాలని యాకోబు, యోహానులు కోరారు. రాబోయే రాజ్యంలో

ఉన్నత స్థాయిలోని కోడి పిల్లగా వారు ఉండగోరారు. వల్లపడినదంతా వారే పొందాలని కోరుకుంటారు. జీవితానికి ఒక నూతన పంథాను ప్రభువు వారికి చూపవలసి వచ్చింది:

> అన్యజనులలో అధికారులని యెంచబడినవారు వారిమీద ప్రభుత్వము చేయుదురు; వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురని మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు. మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడై యుండ గోరినయెడల, వాడు అందరికి దాసుడై యుండవలెను. మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను (మార్కు 10:42బి–45).

“ఇది రాజ్యంలో పని చేయదు. గతంలో అది అలాగే ఉంది గాని, యిప్పుడు రాజ్యము వ్యత్యాసమైనది. రాజ్యంలో పొందేది యిచ్చేదానంత ప్రాముఖ్యమయింది కాదు” అని ప్రభువు వారికి తెలియజేశాడు.

ఆత్మతో నింపబడిన జనులు తన యిష్టం నెరవేర్చుకోవాలని నిర్బంధం చేయరు. వారు యితరులను చూస్తారు. “వారు ఒకరికొకరు లోబడియుంటారు.”

5:19 మరోసారి చదువు. ఒకరికొకరు లోబడియుండడంలో ఉన్న తేటైన ఉద్దేశాన్ని గమనించు: “క్రీస్తునందలి భయముతో.” అక్షరార్థంగా, “క్రీస్తు నిమిత్తమైన భయముతో” అని అది చెప్తుతుంది. “భయము” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *phobos*. దానిలోనుండి “phobia” అనే ఆంగ్ల పదం వచ్చింది. “గౌరవం” అనేదానికంటె భయము అనేది ఎక్కువైన భావాన్ని వ్యక్తపరుస్తుంది. సొలొమోను యిలా అన్నాడు: “దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవ కోటికి ఇదియే విధి” (ప్రసంగి 12:13బి). దేవునికి భయపడడమంటే, ఆయనను తీక్షణంగా అంగీకరించడమే. దేవుడు ఎవరు మనం ఎవరం అనే సంగతిని లెక్కకడతాం. అది మనలను మోకాళ్లమీదికి దించుతుంది. దేవుని తీక్షణంగా మనం అంగీకరించినదాన్ని అది నిర్వచిస్తుంది. పౌలు మనకు ప్రధానంగా చెప్పేదేమంటే, “ఒకరికొకరు లోబడునప్పుడు క్రీస్తును మీరు తీవ్రంగా అంగీకరించినట్టు మీరు కనుపరచుదురు” అని.

ఇతరులతో మనకు ఉండే సంబంధాలన్నిటిలో, లోబడే తత్వము అవసరమై యుంటుంది. నీవు నీ యింట దాసుడవా? ఇతరులనుండి తీసుకొనడం కంటె యివ్వడంలో ఎక్కువ ప్రాధాన్యత పెట్టే వ్యక్తిగా పనిలోగాని, పాఠశాలలోగాని ప్రజలు నిన్ను గూర్చి ఆలోచిస్తారా? స్థానిక సంఘంలోని సంగతి ఏమి? దానినుండి ఏమి పొందుతావో అందు నిమిత్తమే నీవు దానియందున్నావా? నీ సహోదర సహోదరీల అవసరతలను, ఆలోచనలను మనోభావాలను గూర్చి నీవు ఆలోచన కలిగియున్నావా?

అన్యోన్య విధేయతకు సంఘం తర్ఫీదు స్థానమైయుంటుంది. అన్ని రకాలైన జనులను దేవుడు సంఘమందు ఏకం చేస్తాడు. గౌరవించడం, ఘనపరచడం, ఒకరికొకరం లోబడడం అనేవాటిని మనం సంఘంలో నేర్చుకుంటాం. “నా యిష్టం నెరవేర్చుకొననిమ్ము లేకుంటే నేను సంతోషంగా ఉండలేను” అనే లోకపు తత్వాన్ని సంఘంలోనికి మనం

తెచ్చినట్టయితే, అది బహు చెడ్డ స్వభావమైయుంటుంది. అట్టిది ఈ లోకపు తత్వమేగాని, క్రీస్తు యొక్క ఆత్మ కాదు.

## వ్యక్తిగత వ్యాఖ్యానం

ఎఫెసీ. 5:21పై అతి శ్రేష్ఠమైన వ్యాఖ్యానం ఫిలిప్పీ. 2లో కన్పిస్తుంది. పౌలు ఎఫెసీ పత్రిక వ్రాసిన సమీప కాలంలోనే ఫిలిప్పీయులకు కూడా వ్రాశాడు. మనవలెనే ఆది సంఘం కూడా బాంధవ్యాలతో ఒకరితో నొకరు కలిసిపోవడంతో, పుచ్చుకునే స్వభావంకంటె యిచ్చే స్వభావంతో పోరాటం జరిగిస్తూనే ఉంది. పౌలు ఆ సందర్భంలో యిలా వ్రాశాడు,

> కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను (ఫిలిప్పీ. 2:3, 4).

ఒకరికొకరు లోబడియుండుడనే భావనను అది వివరిస్తుంది. ఇప్పుడు, లోబడుటకు వెనుకనున్న ఉద్దేశాన్ని గమనించు. అది క్రీస్తుతో సంబంధం కలిగియుంది.

> క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమిక్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ. 2:5-11).

పరస్పరంగా లోబడడం వినయంతో వస్తుంది. వినయమంటే ఏంటో ప్రభువైన యేసు మనకు కనుపరచాడు. అది ఆత్మపూర్ణమైన జీవితానికి గురుతైయుంది. వినయం లేకుండ జనులతో మనం ఎట్టి సంబంధం కలిగియుండాలని దేవుడు కోరుకున్నాడో అట్టిది ఎన్నడు ఏర్పడదు. అది మనలను దారిలో పెట్టుతుంది. మూఢత్వము, మూయబడిన మనస్సు మనకు లేకుండ అది మనలను కాపాడుతుంది. వినయమనేది యితరుల మనోభావాలను తెలిసికోగలిగేదిగా చేస్తుంది. ఇతరుల లోపాలను భరించేదిగాను, స్వార్థమైన మన ఆలోచనలను దూరపరచేదిగాను అది ఉంటుంది. ఒకరినొకరు సమీపించేదిగాను వినయం ఉంటుంది. ఎవరికి వారే సమర్థించుకునేదిగా అది ఉండదు.

ఇతరుల లోపాలకొరకు, తప్పులకొరకు పరిశీలన చేయడానికి బదులు కృప యొక్క

స్వభావంతో వారిని చూచేలా అది చేస్తుంది. అన్యోన్యమైన క్షేమాభివృద్ధిని వృద్ధి చేయడానికి వినయం వెదకుతుంది. ఊహలనుండి, వ్యర్థ సంభాషణనుండి, పదవులకొరకు ప్రాకులాడ డంనుండి మనలను దూరం చేస్తుంది. క్రీస్తు యెడలనున్న భక్తితత్వాన్ని బట్టి, వినయంతో ఒకరికొకరు లోబరచుకొనండి.

మన వినయాన్ని మనం యింటిలో ప్రదర్శించుకుంటాం. అనుదిన జీవితంలోని ప్రజలతోను, సంఘంతోను క్రీస్తుకు లోబడేవారికందరికిని అది ప్రదర్శింపబడాలి.

## ఆచరణ సంబంధమైన ఆలోచన

"క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి" (5:21). అది తేటగా ఉంది, కదా? ఆచరణలో పెట్టేదానికంటె దాన్ని గ్రహించడం సులభం. అనుదినం దీన్ని జీవించడానికి సహాయపడే మూడు విషయాలను యిక్కడ ఆలోచించుదాం.

1. నీ మార్గమేమైయుందో దాన్ని జరిగించుకొనడానికి నీ కోర్కెకు పిలుపునిమ్ము – అది క్రీస్తు యేసు ఉపదేశానికి వ్యతిరేకంగా వెళ్లే లోకపు మనస్సు. అది నిజంగా ఏమైయుందో ఆ మన మార్గంలో సాగడానికి మనం సమర్థించవచ్చు.

2. ఒక ప్రశ్నను అడుగుకొంటూ ప్రతి సంబంధ బాంధవ్యంలోనికి రా: "నా ద్వారా ఈ వ్యక్తికి ప్రభువైన యేసు ఏమి యివ్వదలచుకున్నాడు?"

3. నీ అనుదిన ప్రార్థనలో ప్రభువు యెదుటికి ఈ మనవితో రా: "చేయుమని నీవు కోరిన రీతిగా యితరులకు లోబడడంలో ఎక్కడ తొలిగిపోతున్నానో నాకు కనుపరచు." ఇతరులతో నీవు సంధించడంలో ఎక్కడ తప్పిపోతున్నావో చూడడానికి ఆయన నీకు సహాయపడనీయ్యి.

## ముగింపు

జీవితంలో అతి ప్రాముఖ్యమైన సంబంధము దేవునితో మనకు ఉండేది. "మనము దేవునియందు భయభక్తులు కలిగియుండి, ఆయన కట్టడలననుసరించి నడుచుకొను చుండవలెను." "ఈయన నా ప్రియ కుమారుడు; ఈయన మాట వినుడి" అని యేసును గూర్చి దేవుడు ప్రకటించాడు. క్రీస్తు ప్రభువు మాట విని ఆయనకు మనం లోబడాలని దేవుడు కోరుతున్నాడు. మన జీవితాలు ప్రభువుతో సరిగానుండకపోతే, జీవితంలోని ఏ యితర బాంధవ్యాలు కూడా సరిగా ఉండవు.

నీ జీవితం యేసుకు సమర్పించు. ఆయన నీ పాపములకు క్షమాపణ, ఈ జీవితానికి నూతన ప్రారంభము ఆయన ప్రసాదిస్తాడు. ఆయన మాట విని ఆయనకు లోబడు. ప్రభువు యిలా అన్నాడు: "నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:15, 16). నీవు ఆయన ఆజ్ఞకు లోబరచుకున్నావా?

క్రైస్తవుడుగా క్రీస్తుకు భయభక్తి చూపలేదన్నట్టు 21వ వచనంవలన నీవు ఒప్పింపబడి ఉండవచ్చు. నీ మార్గమే సరియని నిర్బంధించి, యిటీవల నీవు యితరులను గూర్చి పట్టించుకోకుండ ఉండవద్దు. అది యుద్ధం. స్వార్థంతో మనమందరం పోరాడతాం. నీ

వ్యక్తిగతమైన పోరులో సహాయం చేయుమని ప్రభువును వేడుకో “క్రీస్తునందలి భయముతో ఒకరికొకరు లోబడియుండుడి.” ప్రజలు ఆత్మ నింపుదలగలవారై ఉంటే అది జరుగుతుంది.

సూచనలు

[1]గ్రీకు పదం *hupotasso* మిలిటరి వర్తింపులో పై అధికారికి లోబడడంగా వర్తించబడింది. ఇది బానిసలకు యజమానులకు కూడా వర్తిస్తుంది. ఒకని సొంత హక్కు లేక యిష్టము వదలుకొనడంతో కూడియుంది.